కథ

# జెలసీ

- రజనీ కృష్ణ

"ఈసారి శనివారం క్లైంట్ కాల్‌కి ఎవరుంటారు?" టీమ్ లీడర్ అడిగాడు. అప్పుడే మీటింగ్ పూర్తయిన టీమ్ నోట్‌పాడ్‌లూ, పెన్నులూ సర్దుకుంటూ ఆయన మాట వినీ విననట్టుగానే ఉన్నారు. నేను కింద పెన్ను పడేస్కుని వంగి మళ్ళీ లేవలేదు.

సురేష్ తన పేరు స్టైల్‌గా రాసుకుంటున్నాడు. తన నోట్‌పాడ్ నిండా సురేష్ అనే పేరు తప్ప ఏమీ ఉండదు. ప్రతీ మీటింగులోనూ అతను చేసే పని అదే కావడంతో మంచి కాలిగ్రఫీ స్టైల్స్ అలవడ్డాయి.

"హలో నేను మీకే చెప్తున్నాను. కొంచమన్నా ప్రోఆక్టివ్‌గా ఉండాలమ్మా."

పడిపోయిన నా పెన్ను వెతికి తియ్యడానికి నా ముందు వరుస, వెనుక వరుస అందరూ కిందకి వంగారు.

ప్రతీ వారం చివర అమెరికాలో ఉన్న క్లైంట్‌కి ఆ వారం పనుల స్టేటస్ చెప్పాలి. వాళ్ళ శుక్రవారం రాత్రి అంటే మన శనివారం పొద్దున్న చెప్పాలన్న మాట. అది జనరల్‌గా టీమ్ లీడరు చేస్తాడు. కానీ ఈ సారి ఆయన ఊరు వెళ్తూ ఉండడంతో ఆ భాగ్యం ఇంకెవరికన్నా కలగాలి.

"ఎవరూ ముందుకు రాకపోతే నేను ఎవరో ఒకరి పేరు చెప్పాల్సి వస్తుంది."

అందరికీ చమటలు పట్టడం మొదలయ్యింది. అప్రైసెల్ అయిపోయి వారం అయ్యింది. అందుకనే ఈ నిశ్శబ్దం. కొన్ని రోజులన్నా పెళ్ళాం బిడ్డలతో కలిసి భోంచెయ్యాలని, కంటినిండా నిద్ర పోవాలని ఆశపడ్తున్నారు జనాలంతా. అప్రైసెల్ ముందు రోజులయితే మీటింగులన్నీ కోలాహలంగా ఉంటాయి. అందరూ ఏదో ఒక సమాధానం ఇచ్చేస్తుంటారు. ఆఫీసుకి తొందరగా వచ్చి లేటుగా ఇళ్ళకి వెళ్తారు. కొత్త కొత్త పనులన్నీ నెత్తిన వేస్కుని ఏదో చేసేసామని బాసులకి చూపిస్తుంటారు. అప్రైసెల్ జ్వరం తగ్గితే ఇచ్చిన పని పూర్తి చేసి తొందరగా ఇళ్ళకెళ్దామని చూస్తారు.

నాకూ, హరీష్‌కీ శుక్రవారం రాత్రి లేట్‌నైట్ మూవీ చూసి శనివారం పొద్దున్న లేట్‌గా నిద్ర లేవకపోతే అది ఆరోగ్యమైన (అప్రైసెల్ జ్వరం లేని) వీకెండులాగా అనిపించదు అందుకే నా పేరు చెప్పకూడదు దేవుడా అని దేవుడ్ని తల్చుకుంటున్నాను.

"నేను చేస్తాను" వెనక నుంచి ఒక గొంతుక వినిపించింది. వెనక ప్రీతీని చూసి అందరూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

ప్రీతి (అప్రైసెల్) జ్వరం రోజుల్లో కూడా ఆరోగ్యంగానే పనిచేస్తుంది. ఆఫీస్ టైమింగ్సులోనే ఇచ్చిన పనంతా చేసేసి టైమవగానే ఇంటికి వెళ్ళిపోతుంది. గంటలు గంటలు పొగ బ్రేకులకి వెళ్ళి రాత్రుల వరకూ పన్చేసే బ్యాచిలర్ గ్యాంగుకి ఇది కంటగింపుగా ఉంటుంది. అయినా తను పసిపిల్లాడి తల్లి అని తనని ఎవరూ ఏమీ అనరు.

ఈసారి అప్రైసెల్‌లో తనకంటే నాకు ఎక్కువ పాయింట్లు వచ్చాయి. అది తనకి చెప్పకుండా ఉండాల్సింది. పొరపాట్న చెప్పాను. అప్పట్నించీ మొదలయ్యింది తనకీ బాధ. టీములు ఇద్దరు ముగ్గురు అబ్బాయిలకి మా ఇద్దరి కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. దాని గురించి తనకేమీ బాధ లేదు. తన కోపం అంతా నా మీదనే. సంవత్సరానికి ఒకసారి ఇచ్చే ఈ అప్రైసెల్ రిజల్టు అసలు ఒకళ్ళకొకళ్ళు చెప్పుకోకూడదు. చాలా కాన్ఫిడెన్షల్‌గా ఉంచాలి. లేకపోతే మేనేజరుతో పోట్లాడి నాకు మార్కులు తగ్గించేదే. అలా కుదరదు కాబట్టి ఎట్లాగోట్లా తను నా కంటే బెటర్ వర్కర్ అని నిరూపించుకోవాలని విపరీతంగా తాపత్రయపడ్తోంది. నాకు తనకంటే ఎక్కువ వచ్చిన ఆ నాలుగు మార్కులూ తనని ఎంతగా బాధపెడ్తున్నాయంటే నేను కంప్లీట్ చేసి రివ్యూ అయిపోయి క్లైంట్‌కి పంపిన వర్క్‌ని ఎంత టైమ్ లేకపోయినా చచ్చేటట్టు చదివి, అందులో తప్పులు పట్టుకుని మేనేజరు దగ్గరకి తీసుకెళ్ళింది. ఆయన చివాట్లు పెట్టాడు. నీ పని నువ్వు చూస్కో అని. దాంతో ఇంకా అవమానపడిపోయింది.

నేను చేసే ప్రతీ పని నా తెలివితేటల్ని షో చేస్తున్నట్లో, నాకే తెల్సు అని తనకి చెప్తున్నట్లో కనిపిస్తోంది తనకి. మొన్నటికి మొన్న మీటింగులో టీమ్ లీడర్ ఏదో అడిగాడు. అది నా వర్క్‌కి సంబంధించింది కావడంతోనూ, నేను మేల్కునే ఉండడంతోనూ జవాబు చెప్పాను. వాడు ఖర్మకాలి గుడ్ అన్నాడు. అంతే ఆ తర్వాత మీటింగంతా వాడు అడక్కుండానే జవాబుచెప్పేసి నో అంటే అవమానపడిపోయి, బయటకి వచ్చి వాడికి పక్షపాతం అనీ ఇనెఫిషెంట్ లీడ్ అనీ తిట్టేసింది.

అసలు ఒకప్పుడు నేనూ ప్రీతి మంచి స్నేహితులం. ఎప్పుడూ నవ్వుతూ సరదాగా గడిపేవాళ్ళం. కలిసి వెళ్ళి కలసి వచ్చేవాళ్ళం ఆఫీసుకి, అన్ని ఫంక్షన్లకీ. అలాంటిది ఇప్పుడు నా ఊసే గిట్టట్లేదు. తను డబ్బులు ఖర్చుపెట్టి విడిగా వేరే ఆటోలో వెళ్ళి వస్తోంది ఆఫీసుకి. నేనెక్కడ చూస్తానో అని దాచి దాచి పని చేస్తోంది. ఏంటేంటో పుస్తకాలు తెచ్చి చదువుతోంది. అది సరే, అసలు చిరాకు కల్గించేది ఏంటంటే ఏదో పనున్నట్టు నా డస్కు దగ్గరకి వచ్చి నేనేం చేస్తున్నానో గమనించడం. ఇదంతా ఎంత ఇగ్నోర్ చేద్దామన్నా నాకు కావట్లేదు.

అసలు నన్ను ఎవరైనా కొంచెం మెచ్చుకున్నా భరించలేకపోతోంది. అది పనికి ఏమాత్రం సంబంధం లేని విషయమే అయినా సరే. ఒకసారి నేను బాక్సులో డబుల్ క మీటా తెచ్చాను. టీమంతా తెగ తిన్నారు. కొంత మంది బావుందన్నారు. తర్వాత రోజు తను గులాబ్‌జాములు చేసి తెచ్చి డబుల్ క మీటా కంటే గులాబ్‌జాములు బావున్నాయా లేవా అని అడిగి అడిగి చంపింది.

"ప్రీతీతో నాకు చాలా విసుగ్గా ఉంది హరీష్, ఇంతకు ముందున్న మంచితనం, స్నేహం లేవు తనలో ఇప్పుడు. నాలుగు మార్కులు కోసం అంతగా ఇదై పోవాలా? తనూ హింస పడ్తోంది, నన్నూ హింసపెడ్తోంది." రాత్రి హరీష్ దగ్గర బాధపడ్డాను.

"కొలీగ్ దగ్గర సహజమే కదా, ఏం చేస్తాం తప్పదు" అన్నాడు హరీష్.

"సహజమేంటి? వీక్‌నెస్‌లన్నీ సహజగుణాలా? ఫీలింగుకీ, యాక్షన్‌కీ మధ్య విచక్షణ అనేది ఉండాలి కదా. లేకపోతే అది వీక్‌మైండ్ అయిపో

తుంది. నాలుగు మార్కులు తక్కువ రావడం వల్ల తన విలువ కూడా తగ్గిందనుకుంటే ఎలాగా? చిన్నది లేదు, పెద్దదని లేదు, ప్రతీదానికీ కుళ్ళుకుంటోంది ఈ మధ్య. అలా పక్కవాళ్ళని చూసి ఏడ్చే వాళ్ళంటే ఎవరికుంటుంది గౌరవం?''

''తనకి తక్కువొచ్చాయి కాబట్టి ఇలా అంటున్నావు. ఒక వేళ నీకే తక్కువ వచ్చుంటే నువ్వు కూడా ఇలాగే చేసేదానివేమో?''

''మరీ ఇంత చీప్‌గానా? కొంచెం కుళ్ళుకునే దాన్ని ఒప్పుకుంటాను. కానీ స్నేహానికి విలువిచ్చే దాన్నేమో, మంచి స్నేహితురాల్ని కోల్పోయాను ఈ మార్కుల మూలంగా. మంచి టీమ్‌లాగా ఉండే వాళ్ళం ఇదివరకు. ఇప్పుడు వేరే వేరే ప్రాజెక్టుల్లో వేద్దామని ఆలోచిస్తున్నాడు మేనేజరు..''

''వేరే ప్రాజక్టులా?'' ఆశ్చర్యపోయాడు హరీష్.

''అవును చూడు వేరే ప్రాజెక్టుట. నిన్న మేనేజర్ పిల్చి చెప్పాడు. ఇది వరకు మీ ఇద్దరూ టీమ్‌కి ఒక ఎసెట్‌లాగా ఉండేవాళ్ళు. మీ ఇద్దరి మధ్యా ఏం జరిగిందో తెలీదు. ఇద్దరిలోనూ ప్రొడక్టివిటీ బాగా తగ్గింది. ప్రతీ చిన్న దానికీ తగువులాటలూ, చాలా తల నొప్పిగా తయారు అవుతూన్నారు. మీలో ఒకళ్ళని వేరే ప్రాజెక్టులో వెయ్యాలని ఆలోచిస్తున్నా అన్నాడు. చూడు తన మూలంగా నేను మాటలు పడాల్సి వస్తోంది. నాకీ ప్రాజెక్టు మారడం ఇష్టం లేదు.''

''అయితే వెళ్ళి చెప్పు ఆయనకి. నీ తప్పు లేదని నువ్వెందుకు నష్టపోవాలి తన మూలంగా...'' అన్నాడు హరీష్.

''సార్ ప్రీతీకి నా అప్రైసెల్ రిజల్ట్సు తెల్సాయండి. ఎలా తెలిసాయో మరి. అప్పట్నుంచీ తను ఇలా మారిపోయిందండీ. ప్రాజెక్టు మారిస్తే తననే మార్చండి. నాదేమీ తప్పులేనప్పుడు నేనెందుకు పనిష్ కావాలి?'' చెప్పాను మేనేజరుకి.

''తెల్సాయంటే ఎలా తెలుస్తాయి? నువ్వు చెప్పకపోతే? కాన్ఫిడెన్షల్ మీటింగ్ తెల్సా నీకు? సరే నేను చూస్తాను ప్రీతిని పిలు.''

ప్రీతి వచ్చింది.

''ప్రీతీ, ఈసారి ఆన్‌సైట్‌కి నిన్ను పంపిద్దామనుకుంటున్నా. పద్మని ఇంకోసారి పంపుతా. నువ్వు



## సందేహాలు - సమాధానాలు

### పెళ్ళిలో చంద్రమతి మాంగల్యాన్ని ఎవరూ చూడలేదా?

**1. శ్రీధర్ రావు, విజయవాడ**

**ప్ర : రామాయణం కావ్యమా, పురాణమా? వేదవతి, సీత ఒకరేనా?**

స : వాచ్యము కన్నా వ్యంగ్యం ప్రధానంగా ఉండేది కావ్యం. ఆ కోణంలో చూస్తే వాల్మీకి రాసిన రామాయణం కావ్యమే! ఇక వేదవతి లక్ష్మీ అంశ. ఆమె చేత రావణుడు శపించబడ్డాడు. రావణ సంహారంలో శాపం కూడా ఒక కారణం. అందువలన సీత, వేదవతి ఒకరే అంటారు.

**2. దేవకి, గన్నవరం**

**ప్ర : ఆకాశం అంటే శూన్యం కదా, ఇది పంచభూతాల్లో ఎలా ఉంది?**

స : ఆకాశం అంటే శూన్యం కాదు. ఆకాశం అంటే అవకాశం అని అర్థం. విశ్వం మొత్తం పంచభూతాలతో నిండి ఉంది. మీకు శూన్యంగా కనిపించే ఆకాశం కూడా పదార్థమే!

**3. తాయారమ్మ, విజయవాడ**

**ప్ర : కర్ణుడు దైవాంశ సంభూతుడైతే, శాపగ్రస్తుడు కావడానికి కారణం ఏమిటి.**

స : కర్ణుడు సూర్యభగవానుని అంశ. అందువలన ఇతడు దైవాంశ సంభూతుడే. ఇందులో ఎలాంటి సందేహము లేదు. అయితే దైవ విధివలన రాక్షసాంశ కలిగిన వారితో ఇతనికి సాహచర్యం ఏర్పడింది. ఇది పాపం. అందువల్ల కర్ణుడికి శాపాలు తప్పలేదు.

**4. రుక్మిణి, శ్రీకాళహస్తి**

**ప్ర : చంద్రమతి మాంగళ్యం భర్తకు తప్ప ఇతరులకు కన్పించదంటారు. మరి వారి వివాహ సమయంలో హరిశ్చంద్రుడు తాళికట్టేటప్పుడు ఎవ్వరూ చూడలేదా?**

స : వివాహంలో వేదమంత్రాల సాక్షిగా కట్టిన తర్వాతే అది తాళి అవుతుంది. అంతకు ముందు అది కేవలం సూత్రం మాత్రమే! తాళిగా కట్టాక అది పాతివ్రత్య మహిమ చేత ఇతరులకు కనపడదు.

**5. వెంకట్రావు, హైదరాబాద్**

**ప్ర : షష్టిపూర్తి మహోత్సవం అంటే ఏమిటి? దీనిని ఏ ప్రాతిపదికన చేసుకోవాలి? ఎందుకు చేసుకోవాలి?**

స : మన సంప్రదాయంలో భార్యభర్త కలసి ఒక్కరే! విడివిడిగా వారిని చూడలేదు. పెళ్ళికాని వారికి షష్టిపూర్తి ఉండదు. వివాహం అయినప్పటినుంచీ భార్యా భర్తా ఒక్కటిగానే లెక్కింపబడతారు. భర్తలో భార్య సగభాగం. పురుషుని జన్మతిథిని బట్టి షష్టిపూర్తిని లెక్కిస్తారు. అందువలన ఆ తంతులో మళ్ళీ భార్యమెడలో భర్త మంగళసూత్రం కడతాడు. ఆయురారోగ్య వృద్ధి కోసం దీనిని జరుపుకుంటారు. అయితే ఈ వివాహ తిథికి గుర్తింపులేదు.

---

వెళ్ళగలవా ఆరునెలలు ఆన్‌సైట్‌కి?" మేనేజరు సీరియస్‌గా తన మొహం చూస్తూ అడిగాడు.

నా నెత్తిన పిడుగుపడ్డట్టు అయ్యింది. నేనూ హరీషూ చాలా ప్లాన్లు వేస్కున్నాం. తను కూడా అదే టైములో ట్రిప్ పెట్టుకున్నాడు. మధ్యలో యూరప్ కూడా తిరగాలనుకున్నాం. అది ప్రీతికి కూడా తెల్సు.

"సార్! ఇదేంటి? నన్ను పంపిస్తానన్నారు కదా?!" నేను అరిచినంత పని చేసాను.

"నువ్వాగు కాసేపు" మేనేజరు కసిరాడు.

ప్రీతి మొహం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. నన్ను చూసి విజయ గర్వంతో నవ్వింది.

నాకు ఏడుపు ఒక్కటే తక్కువ. మరీ ఇంత వికటిస్తుందనుకోలా–అసలు ఈయన దగ్గరకి రాకుండా ఉండాల్సింది.

"లేదండీ, తననే వెళ్ళనివ్వండి. తను బాగా డీల్ చేస్తుంది నాకంటే." ప్రీతి చెప్తోంది.

నా చెవుల్ని నేనే నమ్మలేకపోయాను. ఇదేంటి సడన్‌గా ఈ మార్పు తనలో. మేనేజరుని బానే కన్విన్స్ చేసింది. ఆయన కూడా చాలా సంతోషించాడు. కానీ తను రికమెండ్ చేస్తే నేను వెళ్ళడమా? ఛీ! నాకేం అక్కర్లేదని చెప్పాను ప్రీతి వెళ్ళిన తర్వాత.

"ఇలా చూడు పద్మా, అప్రైసెల్ అనేది కిందటేడాది పర్‌ఫామెన్స్‌కి వేసిన మార్కులు మాత్రమే. ఒకసారి ఎక్కువొస్తే ఎప్పుడూ ఎక్కువొచ్చేస్తాయని లేదు, తక్కువొస్తే నువ్వు తక్కువయిపోవు. ఇటువంటి కంపేరిషన్స్ ఉండకూడదనే కాన్ఫిడెన్షియల్‌గా ఉండాలని చెప్తాం. ప్రీతి వెళ్ళలేదని నాకూ తెల్సు. తన బాబుని వదిలి వారంరోజులు ఢిల్లీకి ట్రైనింగ్‌కే వెళ్లనిది, ఆరునెలలు వేరే దేశానికి వెళ్తుందా? మీ ఇద్దరినీ కలపాలనే నేను ఇలా చేసాను. ఇకనించయినా కుదురుగా ఉండి సరిగ్గా పనిచెయ్యండి."

బయటకు వచ్చి ప్రీతిని పట్టుకున్నాను.

"థాంక్స్!"

"హే డోన్ట్ బి సిల్లీ. టీ తాగుదాం వస్తావా?"

మేనేజరు మీద జోకులు వేస్కుంటూ టీ తాగతున్నాం.

"నిన్ను చాలా మిస్ అయ్యాను ప్రీతీ! నీకేం అన్పించడం లేదా? " తల వంచుకుని టీ కప్పులోకి చూస్తూ అన్నాను. తల ఎత్తి చూస్తే తన కళ్ళల్లో నీళ్ళు. నా చేతి మీద చెయ్యి అవునన్నట్టు.

***

"పిన్నీ!" సాయంత్రం ఇంటికి వచ్చి గేటు తీస్తుంటే అక్క కూతురు రింకీ పరిగెత్తుకుంటూ వచ్చింది. "నాకీసారి క్లాసులో ఫస్ట్"

సంతూర్ సోపు యాడ్‌లోలాగా దాన్ని ఎత్తుకుని ముద్దుపెట్టుకున్నా.

"దీనికీ పింకీకి మధ్య పోటీ పెట్టావుట కదా నువ్వు, ఎవరు ఫస్ట్ వస్తే వాళ్ళకి షెటిల్ బ్యాట్ కొని పెడ్తానని. మధ్యాహ్నం నుంచి నా ప్రాణం తీస్తోంది. నీ దగ్గరకి తీస్కెళ్ళమని. కాస్త టీ నీళ్ళు పొయ్యవే తల్లీ. నన్ను టీ కూడా తాగనివ్వలేదిది" కుర్చీలో కూలబడ్డు అక్క చెప్పింది.

"రండి లోపలకి" తాళం తీసి లోపలకి పిల్చా.

"థాంక్సే పద్మా. దీన్ని దార్లో పెట్టావు. నీ షెటిల్ బ్యాట్ ఆశతో పింకీతో ఆటలు తగ్గించి కుదురుగా చదివిందిది."

"ఇంతకీ పింకీ ఏది?"టీ పెడ్తూ అడిగాను.

"దాంతో కటీఫ్ నేను. దానికి ఫస్ట్ ర్యాంక్ రాలేదని కుళ్ళు. దాని నోట్సు పారేస్కుని నాదిమ్మని అడిగింది. నాకు మళ్ళీ ఇస్తుందో లేదోనని నేనివ్వనన్నా. అప్పట్నుంచీ మాట్లాడ్డం మానేసాం" రింకీ చెప్పింది.

"అదేంటి? మీరిద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ కదా?"

"ఇప్పుడు అది నా బెస్ట్ ఫ్రెండ్ కాదు. మేమిద్దరం కటీఫ్"

అయ్యో కలిసి చక్కగా ఆడుకునే పిల్లల్ని చదువు పేరుతో విడగొట్టానే. బాధ వేసింది నాకు.

"ఇదిగో ఇక నించి మీరిద్దరూ చదవడం మానెయ్యాలి. హాయిగా ఆడుకోండి. ఫెయిల్ అయినా ఫర్లేదు, చదువు మటుకూ ఆపేయ్యండి."

"ఒసేయ్ నువ్వు బాగు చెయ్యకపోయినా ఫర్లేదు, నా కూతుర్ని చెడగొట్టకు. నువ్వూ, నీ నీతులూ, ఏదో దార్లో పడ్తోందని సంతోషిస్తున్నాను నేను." అక్క అందుకుంది.

"నీలాంటి తల్లులూ, నాలాంటి పిన్నులే పిల్లల్ని చెడగొట్టేది. చదువుంటే సరిపోతుందా? పిల్లలకి విలువలు తెలియద్దా? పరుగు పందాల్లో తప్ప అన్ని చోట్లా టీమ్ పర్‌ఫామెన్స్ ముఖ్యమిప్పటి రోజుల్లో. ఎంత మంచి టీం ప్లేయరయితే అంత విలువ ఉంటుంది. పిల్లలకి కలిసి చదువుకోవడం, కలిసి ఆడుకోవడం నేర్పాలి. అంతేకానీ కుళ్ళులూ, కుతంత్రాలు కాదు.

ఒసేయ్ రింకీ, నీకొక్కదానికీ షెటిల్ బ్యాటుంటే ఎవరితో ఆడతావు? పింకీకి కూడా ఉంటేనే కదా కలిసి ఆడగలిగేది? దాన్ని కూడా తీస్కురా, ఇద్దరికీ కలిపి గిఫ్ట్ ఇస్తాను. ఈ సారి ఇద్దరికీ 90 శాతం మార్కులురావాలి. అప్పుడే ఇద్దరికీ గిఫ్టులు. ఎవరికి తక్కువొచ్చినా ఇద్దరికీ గిఫ్టివ్వను."

*


రచయిత చిరునామా
పి. రజనీకృష్ణ,
45, ఐడియల్ హోమ్స్,రాజ రాజేశ్వరి నగర్
బెంగుళూరు-560098
ఫోన్: 28602651